గ్రూప్-3 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

వివరాలు వెల్లడించిన ములుగు, భూపాలపల్లి కలెక్టర్లు దివాకర, రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్/ ములుగు రూరల్, నవంబర్ 13 : గ్రూప్-3 పరీక్షకు భూపాలపల్లి జిల్లాలో 17, ములుగు జిల్లాలో 9 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్లు రాహుల్‌శర్మ, టీఎస్ దివాకర తెలిపారు. బుధవారం టీజీపీఎస్సీ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, కార్యదర్శి నికోలస్ పరీక్ష నిర్వాహణపై కలెక్టర్లు, ఎస్పీలు, ప్రాంతీయ కో ఆర్డినేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరు జిల్లాల నుంచి హాజరైన కలెక్టర్లు మాట్లాడుతూ ములుగులో 2,173 మంది, జయశంకర్ భూపాలపల్లిలో 3,707 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు వారు వివరించారు. అనంతరం భూపాలపల్లి కలెక్టర్ పరీక్ష ఏర్పాట్లపై జిల్లా కో- ఆర్డినేటర్, నోడల్ అధికారితో సమావేశం నిర్వహించారు. 17 మంది పరిశీలకులు, 34 మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఒక బయోమెట్రిక్ సూపర్‌వైజర్, 5రూట్లుగా విభజించి 5 మంది రూట్ అధికారులను నియమించామని తెలిపారు. పరీక్షా కేంద్రం ముందు, సీఎస్ రూము, పరీక్షా కేంద్రం హాల్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని తెలిపారు. అనంతరం ఐడీవోసీ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. ఎస్పీ కిరణ్ ఖరే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పరీక్షల ప్రాంతీయ కో ఆర్డినేటర్ వెంకన్న, పోలీస్ నోడల్ అధికారి బోనాల కిషన్, ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శివకుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి బుగులోని జాతర బ్రహ్మోత్సవాలు

భక్తులు కొలిచే మూలవిరాట్

జాతర కార్యక్రమ వివరాలు..

రేగొండ, నవంబర్ 13 : బుగులోని వెంకన్న జాతర ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. మండల కేంద్రానికి 6కిలో మీటర్ల దూరంలోని తిరుమలగిరి శివారు పాండవుల గుట్టలపై కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి జాతర కార్తీక పౌర్ణమి నుంచి నాలుగు రోజులపాటు వైభవంగా జరుగనుంది. జాతరకు ఉమ్మడి జిల్లా నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య, విద్యుత్, మంచి నీటి సౌకర్యంతోపాటు పరకాల, భూపాలపల్లి నుంచి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు జాతర చైర్మన్ వెంకటస్వామి, ఈవో శ్రీనివాస్ తెలిపారు. అలాగే గుట్టపై విద్యుత్ లైట్లతోపాటు, స్నాన ఘట్టాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

గురువారం వంశీయ అర్చకులు కూర్మాచలం వెంకటేశ్వర్లు ఇంటి నుంచి గుట్టపైకి దేవుడిని తీసుకెళ్తారు. గుట్టపై స్వామి వారిని ప్రతిష్ఠించి అభిషేకం, ప్రత్యేక పూజలు చేస్తారు. 15వ తేదీ శుక్రవారం బండ్లు తిరుగుట, అభిషేకం, ప్రత్యేక పూజలు, 16,17,18 తేదీల్లో యథావిధిగా జాతర, 18సాయంత్రం స్వామి వారు కొండ పైనుంచి సేవ మీద గ్రామంలోకి రావడంతో జాతర ముగుస్తుంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777961 WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

రాష్ట్ర స్థాయికి ఎంపికైన జాకారం విద్యార్థులు

ములుగురూరల్, నవంబర్ 13 : జాకారం సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల మైదానంలో జరుగుతున్న జోనల్‌స్థాయి క్రీడోత్సవాల్లో జాకారం గురుకులానికి చెందిన విద్యార్థులు కబడ్డీ అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. మూడు రోజులుగా జరుగుతున్న క్రీడోత్సవాలు నేడు ముగియనున్నాయి. ఈ క్రీడల్లో కాళేశ్వరం జోన్ పరిధిలోని గురుకులాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. అథ్లెటిక్స్ 800 మీటర్ల విభాగంలో మంథినికి చెందిన సాత్విక్, షాట్‌పుట్ విభాగంలో కోటపల్లికి చెందిన సంకీర్త్, 400మీటర్ల విభాగంలో ఆసిఫాబాద్‌కు చెందిన వాసుదేవ్, ఏటూరునాగారానికి చెందిన రాకేశ్ ఎంపికయ్యారు. దీంతోపాటు వాలీబాల్, ఖో-ఖో పోటీలను సైతం నిర్వహించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గోవిందరావుపేట, నవంబర్ 13 : సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూడి శ్రీనివాస్‌రెడ్డి, గోవింద్‌నాయక్, రమేశ్, పూర్ణచందర్, మధు, మధుసూదన్‌రెడ్డి, సాంబయ్య, స్వరూప, శ్రీనివాస్‌రావు, సురేశ్, చందూలాల్, ప్రసాద్, హరిసింగ్, శ్రీనివాస్‌రావు, మోహన్‌రాథోడ్, రమేశ్, సంజీవ, హరిబాబు, కనకయ్య, ఓదేలు, కృష్ణారెడ్డి, రామారావు ఉన్నారు.

VAAGDEVI PHARMACY COLLEGE
Accredited by NAAC with 'A' Grade (Autonomous)
Private Un-Aided Non-Minority, Approved by PCI, New Delhi & Affliated to JNTUH, Hyderabad
Contact: 8886536969, 7799096969, www.vaagdevipharmacycollege.com
VAAGDEVI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
Private Un-Aided Non-Minority, Approved by PCI, New Delhi & Affliated to KU Warangal.
Contact: 8309602244, 9989836567, www.vaagdeviips.org
NOTIFICATION FOR EAPCET(B) SPOT ADMISSIONS-2024-25
Few seats are available in **B.Pharmacy & Pharm-D** Courses. Interested eligible candidates who have not taken admission in any other institution can attend for spot Admission on **16.11.2024 at 09:00am.** Along with all Original Certificates and tution fee. Admissions will be made as per the guidlines issued by the Convener TGEAPCET(B)-2024.
Note: The Candidates admitted under Spot Admissions are not eligible for any fee reimbursement/ Scholarship.
Date: 13.11.2024 Sd/-Principal
Khammam Road, Bollikunta, Warangal-506005. Telangana State

ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్‌ఖరే

భూపాలపల్లి రూరల్, నవంబర్ 13 : రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో రహదారి ప్రమాదాల నివారణ చర్యలపై పోలీస్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2022 నుంచి 2024 వరకు జరిగిన రహదారి ప్రమాదాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 14 ప్రమాదకరమైన బ్లాక్ స్పాట్స్ గుర్తించామని, వాటిని పోలీస్, రవాణా, ఆర్‌అండ్‌బీ అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సింగరేణి, కేటీపీపీ, ఇసుక రవాణా చేసే వాహనాలు అధిక లోడ్, వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా వేగ నియంత్రణ చర్యలు పాటించాలని సూచించారు. రహదారుల పక్కన పెరిగిన చెట్ల కొమ్మలు తొలగించాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదాల్లో గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం అందించడానికి ఏర్పాట్లు చేయాలని, మైనర్లు వాహనాలు నడుపకుండా తల్లిదండ్రులు నియంత్రణ చేయాలని సూచించారు. ఓవర్ లోడ్ వాహనాలకు జరిమానా విధించాలని ఆదేశించారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ జిల్లాలో కాటారం, భూపాలపల్లి డివిజన్లలో ఇప్పటి వరకు 17 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో శిక్షలు పడినట్లు తెలిపారు. జిల్లాలో 2022 నుంచి 2024 వరకు 723 రహదారి ప్రమాదాలు జరిగాయని, వాటిలో 234 మంది ప్రాణాలు కోల్పోగా, కొంతమందికి గాయాలైనట్లు తెలిపారు. తప్పుడు నంబర్లు వినియోగించే వాహనాలు, నంబర్లు లేని వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. టీజీ ఎండీసీ అధికారులు పరిమితికి మించి ఇసుక లోడ్ చేయకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గుంతలు గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, రహదారుల మధ్యలో ఫ్లెక్సీల ఏర్పాటు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రత్యేక డ్రైవ్ చేపట్టి వాటిని తొలగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకటేశ్వర్లు, జాతీయ రహదారుల ఈఈ మనోహర్, ఆర్టీవో సంధాని, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయండి

అనంతరం కలెక్టర్ పౌర సరఫరాల సంస్థ, మార్కెటింగ్, సహకార శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు, ట్యాబ్ ఎంట్రీ సిబ్బందితో మాట్లాడారు. మొదటి దశలో ఏర్పాటు చేయనున్న 169 కొనుగోలు కేంద్రాలను గురువారం వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సీజన్ ప్రారంభమైనందున ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. మల్హర్ మండల పర్యటనలో టార్పాలిన్లు కనిపించలేదని, సన్న, దొడ్డు రకం ధాన్యం గుర్తించడానికి వీలుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలిగితే ఇన్‌చార్జిని బాధ్యుడిని చేస్తామని హెచ్చరించారు. ధాన్యం ఎప్పటి కప్పుడు రవాణా చేసేందుకు వాహనాల ఏర్పాటుతో పాటు హమాలీలను సిద్ధంగా ఉంచాలని, 48 గంటల్లో చెల్లింపులు చేయాల్సి ఉన్నందున ఎప్పటికప్పుడు ఓపీఎమ్మెస్‌లో నమోదు చేయాలన్నారు. మిల్లర్ల వద్ద ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలన్నారు. అలాగే ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న అఖిల భారత సహకార వారోత్సవాలను విజయవంతం చేయాలని క్లస్టర్, మానిటరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్, డీఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్ పాల్గొన్నారు.

రేపు కోటగుళ్లలో 11వేల ప్రమిదలతో దీపోత్సవం

గణపురం, నవంబర్ 13 : కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం కోటగుళ్లలో పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. 11 ఏండ్లుగా కార్యక్రమం కొనసాగుతుండగా 15న సాయంత్రం 6 గంటలకు ఆలయ ప్రాంగణంలో 11 వేల మట్టి ప్రమిదలతో దీపోత్సవం నిర్వహించనున్నారు. బుధవారం గర్భాలయ ప్రాంగణాన్ని నీటితో శుద్ధి చేసిన అనంతరం ప్రమిదలను ఆలయంలోకి తరలించారు. 11వేల దీపాలను సుమారు రెండు క్వింటాళ్ల నూనెతో దీపోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

క్షుద్ర పూజలను నమ్మొద్దు : కాటారం డీఎస్పీ

కాటారం, నవంబర్ 13 : క్షుద్ర పూజలను ప్రజలు నమ్మవద్దని, మూఢ నమ్మకాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. కాటారం సబ్ డివిజన్ పరిధి గ్రామాల్లో ఇటీవల కొంత మంది ఒకరిని చూసి ఒకరు మూఢ నమ్మకాలతో మూడు కూడళ్లలో ఇలాంటి పూజలు చేస్తున్నారన్నారు. అనారోగ్యంతో ఉన్న ప్రజలను మోసపూరిత మాటలతో నమ్మించి వారికి క్షుద్ర పూజలు చేసే వారిపై నిఘా ఉంచామన్నారు. అలాంటి వ్యక్తుల సమాచారం పోలీసులకు ఇస్తే వారితోనే నిజాలు చెప్పిస్తామన్నారు. ఇటీవల మహదేవపూర్, కాటారం మండలాల్లో క్షుద్ర పూజలు బయటపడిన సంఘటనలపై విచారణ చేపడుతున్నామన్నారు. ప్రజలు శాస్త్రీయ ఆలోచనలతో ఉండాలని, శారీరక, మానసిక అనారోగ్య సమస్యలు ఉంటే ధైర్యంగా ఆస్పత్రిలో చూపించుకోవాలన్నారు.

ఐకేపీ గోదామును వినియోగంలోకి తేవాలి

మంగపేట, నవంబర్ 13 : మండలంలోని తిమ్మంపేట ఐకేపీ గోదామును వినియోగంలోకి తీసుకురావాలని స్థానిక రైతులు కోరారు. ఈ మేరకు బుధవారం పలువురు రైతులు విలేకరులతో మాట్లాడారు. రైతుల సౌకర్యార్థం ఇక్కడ నిర్మించిన గోదామును అధికారులు పట్టించుకోకపోవడం వల్ల లోపల మొత్తం రాళ్లు, మట్టితో అపరిశుభ్రంగా మారినట్లు వాపోయారు. గోదాము ఉండి కూడా అకాల వర్షాలు కురిసినప్పుడు తమ పంట ఉత్పత్తులను లోపల నిల్వచేసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడి పశువులకు ఆవాసంగా మారి రోజురోజుకూ అపరిశుభ్రంగా మారిపోతున్నదని అన్నారు. అధికారులు స్పందించి లక్షలాది రూపాయలతో నిర్మించిన ఈ గోదామును రైతులకు వినియోగంలోకి తీసుకురావాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

ఇసుక లీచ్‌లను సందర్శించిన అధికారులు

ఏటూరునాగారం, నవంబర్ 13 : ఐటీడీఏ పరిధిలోని గిరిజన ప్రాంతాల్లో ఉన్న ఇసుక రీచుల్లో సొసైటీ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను గిరిజన సంక్షేమశాఖ ఉన్నతాధికారులు సేకరించారు. ఇందులో భాగంగా వాజేడు మండలం రాంపూర్, మంగపేట మండలం చుంచుపల్లిలోని ఇసుక క్వారీలను గిరిజన సంక్షేమశాఖ జనరల్ మేనేజర్ శంకర్‌రావు, అసిస్టెంటు డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, టీఎస్ఎండీసీ జీఎం ఎల్లయ్య సందర్శించారు. ఆయా సొసైటీ సభ్యులతో మాట్లాడారు. 64యాక్టు ప్రకారం సొసైటీలు ఏర్పాటు చేయాలని సభ్యులు అధికారులకు విన్నవించారు. వారి వెంట పర్యటనలో పలువురు అధికారులు, టీఎస్ఎండీసీ పీవో శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

20నుంచి రామప్ప నీటి సరఫరా నిలిపివేత

వెంకటాపూర్, నవంబర్ 13 : పాలంపేట గ్రామంలోని రామప్ప చెరువు పారకం కింద సాగు చేస్తున్న వరి పొలాలను ఇరిగేషన్ డీఈ రవీందర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ నెల 20వ తేదీ నుంచి పంట పొలాలకు రామప్ప చెరువు నీటి సరఫరాను నిలిపి వేస్తున్న నేపథ్యంలో పంటలను పరిశీలించామని తెలిపారు. రైతులకు నీరు అవసరం ఉంటే 20వ తేదీ వరకు పొలాలకు నీరు వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

రామాలయంలో తులసి-ఉసిరి కల్యాణం

ఏటూరునాగారం, నవంబర్ 13 : మండల కేంద్రంలోని శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో కార్తీక ద్వాదశి సందర్భంగా బుధవారం రాత్రి తులసి-ఉసిరి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా చేపట్టారు. కల్యాణ తంతును అర్చకులు నాగేశ్వర్‌రావు శర్మ చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయం ఆవరణలో దీపోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్పీ, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి

కలెక్టర్, ఎస్పీకి బీఆర్ఎస్ నాయకుల వినతి

ములుగురూరల్, నవంబర్ 13 : ములుగు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కోగిల మహేశ్, నాయకులు గొర్రె సమ్మయ్య, ఆరెందుల కుమారస్వామి కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ డాక్టర్ పీ శబరీష్‌లను వారి కార్యాలయాల్లో వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ లేనందున రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మితిమీరిన వేగంతో ఇసుక లారీలు, ఇతర వాహనాలు జాతీయ రహదారిపై రాకపోకలు కొనసాగిస్తున్నందున సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. జాతీయ రహదారిపై రద్దీగా ఉన్న యాటర్న్‌ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కోరగా కలెక్టర్, ఎస్పీలు సానుకూలంగా స్పందించారని తెలిపారు. అధికారులతో చర్చించి త్వరలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

ఆటోను ఢీకొట్టిన కారు : నలుగురికి గాయాలు

ఒకరి పరిస్థితి విషయం

ములుగురూరల్, నవంబర్ 13 : మినరల్ వాటర్‌లోడ్‌తో వస్తున్న ట్రాలీ ఆటోను కారు ఢీకొట్టిన ఘటనలో నలుగురు గాయపడిన ఘటన ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

జిల్లా కేంద్రంలో కీసర వినోద్ అనే యువకుడు మినరల్ వాటర్ ఆటో నడుపుతున్నాడు. వినోద్ ఉదయం పెట్రోల్ బంక్‌లో డీజిల్ కొట్టుకొని తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన అన్నపురెడ్డి కృష్ణచైతన్య, ఇనుముల సమ్మక్కతోపాటు మరో మహిళతో కారులో హనుమకొండ వైపు వెళ్తున్నాడు. బండారుపల్లి ఎక్స్ రోడ్ యాటర్న్ వద్ద ఆటోను కారు వేగంగా ఢీకొట్టడంతో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ వినోద్ కడుపులో స్టీరింగ్ గుచ్చుకొని ప్రేగులు బయటకు రావడంతోపాటు తలకు తీవ్ర గాయాలయ్యాయి. కారులో ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో కారులోని కృష్ణచైతన్య, సమ్మక్క, మరో మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. కాగా, వారిని స్థానికులు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వినోద్ పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు ఎంజీఎంకు రెఫర్ చేశారు. పోలీసులు కారు, ఆటోలను స్టేషన్‌కు తరలించారు.

బెగ్లూర్‌లో హనుమాన్ చాలీసా పారాయణం

మహదేవపూర్, నవంబర్ 13 : మండలంలోని బెగ్లూర్‌లో బుధవారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు.11 మందితో కూడిన హనుమాన్ భక్తుల బృందంతో 1,111 సార్లు పారాయణం చేశారు. ఈ నెల 15 న శుక్రవారం పౌర్ణమి రోజున ఉదయం 8:11 గంటలకు ధాత్రినారాయణ (ఉసిరి చెట్టు) పూజ, దీవ దానము, సాలగ్రామదానము, శ్రీ వీరవేంకట సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కెపాసిటర్లు అమర్చుకోవాలి

కృష్ణ కాలనీ, నవంబర్ 13 : బోరు మోటార్లకు రైతులు కెపాసిటర్లు అమర్చుకోవాలని భూపాలపల్లి సర్కిల్ డివిజనల్ ఇంజినీర్, టెక్నికల్ అండ్ సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశం అన్నారు. మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు వేషాలపల్లిలో విద్యుత్ శాఖ అధికారులు పాలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈ మాట్లాడుతూ రైతులు కరెంట్ విషయంలో జాగ్రత్తలు పాటిస్తూ, బోర్ మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలన్నారు. సొంతంగా ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేసుకోవద్దని సూచించారు. కరెంట్ విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉన్నా స్థానిక విద్యుత్ సిబ్బందికి లేదా టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ ఏఈ కే విశ్వాస్‌రెడ్డి, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మంగపేట, నవంబర్ 13 : మండలంలోని తిమ్మంపేట, మల్లూరు గ్రామాల్లో సెర్ప్ డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం డీపీఎం గోవిందచౌహాన్ ఏపీఎం అప్పారావుతో కలిసి ప్రారంభించారు. సన్నరకం ధాన్యానికి రూ.2,320, దొడ్డు రకానికి రూ.2,300ల చొప్పున ప్రభుత్వం ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీసీ మల్లేశ్వరి, ఏఈవో గాయత్రి, కమిటీ సభ్యుడు, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు

వాజేడు, నవంబర్ 13 : మండల కేంద్రంలోని స్థానిక పీహెచ్‌సీ వద్ద బుధవారం వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. లక్షణనాలు ఉన్నవారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్లు కోటిరెడ్డి, వెంకటరమణ, ఎల్‌టీ రజనీకాంత్, ఆశ కార్యకర్తలు పద్మ, రమణ, లక్ష్మి, జానకి పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- **బయోమెట్రిక్ వేసి గైర్హాజర్ అవుతున్న వైద్యులపై చర్యలు**
- **వైద్యశాలల తనిఖీలో వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్**

ములుగులో వైద్యులతో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

ములుగు రూరల్/ ఏటూరునాగారం/గోవిందరావుపేట, నవంబర్ 13 : రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానతోపాటు మెడికల్ కాలేజీని, ఏటూరునాగారం మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలను, గోవిందరావుపేట, పస్రా పీహెచ్‌సీలను తనిఖీ చేశారు. వైద్యశాలలోని పలు విభాగాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ఉన్న రోగులు, సహాయకులతో మాట్లాడి వైద్యశాలలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఏటూరునాగారంలో రిక్వాయిర్‌మెంట్లు అవసరముంటే సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆయన ములుగులో వైద్య సిబ్బందితో, ఏటూరునాగారంలో విలేకర్లతో మాట్లాడారు. పీహెచ్‌సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను తనిఖీ చేసినట్లు తెలిపారు. స్టాఫ్, ఇతర వివరాలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన సరిగా పాటించడం లేదనే ఫిర్యాదులు అక్కడక్కడ వచ్చినట్లు తెలిపారు. ఆత్మకూరు పీహెచ్‌సీని 9.30గంటలకు సందర్శించగా ఒక ఏఎన్ఎం మాత్రమే ఉందన్నారు. ములుగులోని ఏరియా వైద్యశాలలో డాక్టర్లు బయోమెట్రిక్ పెట్టిన తర్వాత కొందరు ఆబ్‌సెంట్ ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రభుత్వానికి నివేదించి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ములుగు వైద్యశాలలోని ల్యాబ్ వద్ద రిపోర్టులు ఆలస్యంగా ఇస్తున్నట్లు చెప్పారన్నారు. టీ డయాగ్నసిస్ మెటీరియల్ లేకపోవడం వల్ల జాప్యం జరుగుతున్నట్లు తెలిసిందని, వెంటనే సంబంధిత విభాగానికి సరఫరా చేసే విధంగా చూస్తామన్నారు. ములుగులో రేడియోలజిస్టు లేరని, ఎవరైనా వస్తే భర్తీ అవుతుందన్నారు. పస్రా పీహెచ్‌సీలో రోగుల సంఖ్య ఎక్కువగా ఉందని, సేవలు ఇక్కడ బాగానే అందుతున్నాయన్నారు. ఏటూరునాగారంలోని సామాజిక వైద్యశాలలో ఆహారం, సెక్యూరిటీ, సానిటేషన్ సేవలను పరిశీలించామని, అన్ని సవ్యంగానే ఉన్నాయన్నారు. ఇక్కడ టీ హబ్ భవనం రెడీగా ఉందని, పరికరాలు త్వరగా వచ్చే విధంగా చూస్తామన్నారు. రాష్ట్రంలో రెగ్యులర్ 1690 పోస్టులు ఖాళీ ఉన్నాయని, వాటిని నేరుగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈలోగా అత్యవసర సేవలు అవసరం ఉంటే కాంట్రాక్టుగా కూడా తీసుకునేందుకు సమ్మతంగా ఉన్నట్లు తెలిపారు. ఆయన వెంట డీఎంహెచ్‌వో గోపాల్‌రావు, జిల్లా డీసీహెచ్ఎస్, సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్, ఆర్ఎంవో డాక్టర్ ప్రవీణ్‌రెడ్డి, ఏటూరునాగారం సూపరింటెండెంట్ డాక్టర్ సురేశ్‌కుమార్, వైద్యులు రఘు, చంద్రశేఖర్, వినయ్, భిక్షపతిరావు, నర్సింగ్ సిబ్బంది ఉన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన
దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణ